



# భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | 3 | జనవరి | 2025 ◆ పేజీలు : 7


## ప్రతీ ఉద్యోగి కంపెనీ భవిష్యత్ కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

### పని గంటలను మెరుగుపరచుకోవాలి

### సింగరేణి ఉద్యోగులకు సీఎండీ ఎన్.బలరామ్ పిలుపు



**కొత్తగూడెం సింగరేణి / జనవరి 2, (ప్రజాజ్యోతి):**

సింగరేణిలో పని చేస్తున్న ప్రతీ ఒక్క ఉద్యోగికి సమాజంలో మంచి గౌరవం, గుర్తింపు లభిస్తున్నాయని.. మనల్ని ఉన్నత స్థాయిలో నిలబెడుతున్న సంస్థ భవిష్యతే ప్రతీ ఒక్కరికీ ప్రథమ ప్రాధాన్యం కావాలని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం ప్రతీ ఒక్కరూ తమకు కేటాయించిన 8 గంటల పాటు అంకితభావంతో పనిచేయాలన్నారు. నూతన సంవత్సరం

మిగతా 2 లో...



2 లో..

# ఇసుక తోడేళ్ళ... తీరు మారేదెన్నడూ...?

**అధికారుల చర్యలా....?**
**నాన్చుడి దోరణినా...?**

**రైయ్..రైయ్ మంటూ రేయింబవళ్లు తోలకం..**

**ఇసుక అక్రమ రవాణాను అరికట్టక పోవడం వెనుక అనుమానాలు ఎన్నో..**

**పోలీస్, రెవిన్యూ కిమ్మనుకుండా ఉండడం ఎందుకో మరీ..**

ఇసుక అక్రమం అంటే వేలాకోలం కాదు. పుష్పరాజులు అక్కడ..తగ్గేదే లే..అంటూ ఇసుక తోడేళ్లు తీరు మారేదెన్నడో అర్థం కావడం లేదు.. అరికట్టాల్సిన సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనుకాడుతున్నారా.. నాన్చుడి దోరణి అవలంభిస్తున్నారా...అర్థం కావడం లేదు. వార్తా కథనాలలో ప్రచురితమవుతున్న కొద్ది రైయ్..రైయ్ మంటూ రేయింబవళ్లు రెచ్చిపోయి పోటీలు పడీ ఇసుక అక్రమ రవాణాకు జోరు పెంచారు.

◆ లక్ష్మీదేవిపల్లి, ప్రజాజ్యోతి



# ఆధ్యాత్మిక సందడి

## మూడో రోజు వరాహావతారంలో రామయ్య దర్శనం
## శ్రీ సీతారామ చంద్రస్వామికి భక్తుల నీరాజనాలు

**భద్రాచలం, జనవరి 2 (ప్రజాజ్యోతి ):**

శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో శ్రీ వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు కొనసాగుతున్నాయి. వేడుకల్లో గురువారం మూడో రోజు స్వామి వారు వరాహావతారంలో దర్శనమిచ్చారు. లోకకంటకుడైన హిరణ్యాక్షుడిని సంహరించి భూమిని తన కోరలతో పైకెత్తి లోకసంరక్షణ చేపట్టిన వరాహావతారంలో దర్శనమిచ్చిన రామయ్య స్వామికి భక్తులు నీరాజనాలు పలికారు. తెల్లవారుజామున ఆలయంలో స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించి ఆరాధన, ఆరగింపు ఇచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన ఉత్సవమూర్తులను ఆలయ ప్రాంగణంలోని బేడా మండపం వద్దకు తీసుకొచ్చి పూజలు చేశారు. అనంతరం వేద పండితులు దివ్య ప్రబంధాలు పఠించారు. ఆ తర్వాత వరాహావతారంలో అలంకరించిన స్వామివారిని అంతరాలయం నుంచి బేడా మండపానికి తీసుకొచ్చి ఆళ్వార్లతో కొలువుదీర్చారు. ప్రత్యేక పూజలు

మిగతా 2 లో...

## మంత్రి పొంగులేటిని కలిసిన రజాక్



**రుద్రంపూర్ సింగరేణి / జనవరి 2, (ప్రజాజ్యోతి):**

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని గురువారం ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సింగరేణి కార్మికులు ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కార్మికుల సమస్యలు త్వరలోనే సహకారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు పాల్గొన్నారు.

# డివైడర్ల బాధలు ... ప్రజల ఇక్కట్లు

### అధికారుల అనాలోచిత పనులు

**కొత్తగూడెం / జనవరి 2 (ప్రజాజ్యోతి ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా ఆవిర్భావం జరిగిన తరువాత జాతీయ రహదారుల పేరుతో మార్గం సుగమం చేసేందుకు రోడ్డు మధ్యలో అక్కడక్కడ ఏర్పాటు చేసిన డివైడర్లు ప్రజలకు అనేక ఇబ్బందులు పెడుతున్నాయి. భద్రాద్రి జిల్లాలో ప్రధానంగా బస్టాండ్ సెంటర్ నుంచి పాత డిపో వరకు జాతియ రహదారి మధ్యలో నాలుగు అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన డివైడర్లు ప్రజల రాకపోకలకు అనేక ఆటంకాలు కలుగుతున్నాయి. రైల్వే స్టేషన్ దగ్గర నుంచి పాత డిపో వరకు డివైడర్ల మధ్యలో దారి ఇవ్వక పోవడంతో వాహనదారులు ప్రజలు దూరంగా ఉన్న డివైడర్ను దాటి రావల్సిందే. జిల్లా కేంద్రం కావడంతో వ్యాపార సముదాయాలు పెరగడంతో అదే తరహాలో సూపర్ బజార్ సెంటర్లో నిత్యం ప్రజలతో రద్దీ ఏర్పడుతుంది. అక్కడక్కడ అవసరం లేని చోట దారి సౌకర్యం కల్పించిన అధికారులు రోడ్డు అటువైపు నుంచి ఇటువైపు వెళ్లేందుకు అత్యవసర మార్గాన్ని ఏర్పాటు చేయాల్సిన అధికారులు అవసరం లేని చోట కల్పించడం పట్ల

మిగతా 2 లో...



## ప్రతీ ఉద్యోగి కంపెనీ భవిష్యత్ కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి...)

నేపథ్యంలో గురువారం సింగరేణి భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగులందరినీ ఉద్దేశించి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ప్రతీ ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఉద్యోగుల పనితీరుపై పూర్తి స్థాయిలో మదింపు ఉంటుందని, పనిచేసే వారికి తగిన గుర్తింపు, నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయన్నారు. రక్షణ, నాణ్యతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదక సాధించాలని, ప్రతీ ఒక్కరూ వారికి కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, జీఎం కో ఆర్డినేషన్ ఎస్డి.ఎం.సుభానీ, జీఎం మార్కెటింగ్ రవి ప్రసాద్, జీఎ సోలార్ సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ల బాధలు ... ప్రజల ఇక్కట్లు



(మొదటి పేజీ తరువాయి...)

విస్మయానికి గురవుతున్నారు. ప్రధానంగా వృద్ధులు రోడ్డుకు ఇరువైపుల దాటి వెళ్లాలంటే అనేక అవస్థలు పడుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఆసుపత్రులకు అతి త్వరగా వెళ్లాలంటేనే చుట్టూరా తిరిగి రావల్సిందే. కొత్తగూడెం జిల్లాలో జాతియ రహదారి హౌసింగ్ బోర్డు వద్ద నుంచి పాత డిపో వరకు ఏర్పాటు చేసిన డివైడర్లు పట్టణ మునిసిపాలిటీలో ఒక తీరు రూరల్ ప్రాంతంలో మరొక తీరు డివైడర్లు మరొక తీరు డివైడర్లు నిర్మించి మమా అనిపించారు. హౌసింగ్ బోర్డు నుంచి పోస్టాఫీస్ వరకు అతి తక్కువ ఎత్తులో డివైడర్లు ఏర్పాటు చేసి అవసరం ఉన్న చోట ప్రజలు రోడ్డు దాటేందుకు మార్గాన్ని ఏర్పాటు చేసిన అధికారులు పట్టణ ప్రాంతంలో ఉన్న డివైడర్లకు అక్కడక్కడ రోడ్డు దాటేందుకు వీలు లేకుండా చేశారు. పండుగ వేళల్లో సూపర్ బజార్ ప్రాంతంలో డివైడర్ దాటి వెళ్లాలంటేనే అనేక ఇబ్బందులు నిత్యం పడుతున్నారు. కొందరు పోలీస్ నిబంధనలకు దాటి ప్రజల రాకపోకలకు సులువుగా రోడ్డు ఇరువైపుల ఉన్న డివైడర్ ను ఏర్పాటు చేస్తే ఆ డివైడర్లను కూడా ఆక్రమించుకుని చిరు వ్యాపారులు షాపులు నిర్మిస్తున్నారు.

### వృద్దులను దృష్టిలో పెట్టుకుని డివైడర్ మర్గాన్ని సులువు చేయాలి – వందనపు సూర్యప్రకాష్ రావు



కొత్తగూడెం సూపర్ బజార్ జాతియ రహదారిపై ఏర్పాటు చేసిన డివైడర్లతో అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. సాధారణంగా రైతుబజార్, గణేష్ టెంపుల్ , ఆసుపత్రుల ప్రాంతాలలో ప్రజలు ఈ డివైడర్లతో పడుతున్న కష్టాలను తొలగించండి.

## వ్యక్తిపై పోక్సో కేసు నమోదు

**టేకులపల్లి, జనవరి 02, ప్రజాజ్యోతి**

: మండలంలోని బోడు పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుని పై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి. శ్రీకాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గంగారం పంచాయతీ మిట్టపల్లి గ్రామంలో నివాసముంటున్న ఒక నిరుపేద కుటుంబానికి చెందిన 15 సంవత్సరాల బాలికను సంపత్ నగర్ గ్రామానికి చెందిన మాలోత్ శివ సన్నాఫ్ హేమ్లు అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడు. మాలోత్ శివ పై బాలిక తల్లిఫిర్యాదు మేరకు బోడు పోలీస్ స్టేషన్లో ఆ వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి. శ్రీకాంత్ తెలిపారు.

# ఆధ్యాత్మిక సందడి



(మొదటి పేజీ తరువాయి...)

అనంతరం పల్లకీపై ఊరేగింపుగా మంగళవాయిద్యాలు, బాజా భజంత్రీలు, భక్తుల కోలాహలం నడుమ మిథిలా స్టేడియంలోకి తీసు కొచ్చారు. వేదికపై కొలువుదీర్చి, అర్చకులు హారతి ఇచ్చారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం కోలాటాల నడుమ భక్తుల రామనామస్మరణలతో తిరువీధి సేవ సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేదపండితులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



### నేడు నరసింహావతారంలో..

అధ్యయనోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామివారు నర్సింహావతారంలో దర్శన మివ్వనున్నారు. కుజ గ్రహ బాధలు ఉన్న వారు నరసింహావతారాన్ని దర్శించుకుంటే విముక్తి పొందుతారని శాస్త్రం చెబుతుందని పండితులు పేర్కొంటున్నారు. తన ప్రియభక్తుడైన ప్రహ్లాదుని అనేక బాధలకు గురిచేస్తున్న హిరణ్యకశివుడు అనే రాక్షసుడిని సంహరించడానికి నారాయణుడు నరసింహావతారాన్ని ధరించాడని, ఈ అవతార నిడివి స్వల్పకాల్పమైనా, భగవానుని సర్వవ్యాపకతను తెలియచేసిందని చెబుతున్నారు.

# ఇసుక తోడేళ్ల తీరు మారేదెన్నడూ...

**లక్ష్మీదేవిపల్లి / జనవరి 2, (ప్రజాజ్యోతి):**

ఇసుక అక్రమం అంటే వేలాకోలం కాదు. పుష్పరాజులు అక్కడ..తగ్గేదే లే..అంటూ ఇసుక తోడేళ్లు తీరు మారేదెన్నడో అర్థం కావడం లేదు.. అరికట్టాల్సిన సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనుకాడుతున్నారా.. నాన్చుడి దోరణి అవలంభిస్తున్నారా...అర్థంకావడంలేదు. వార్తాకథనాలలో ప్రచురితమవుతున్న కొద్ది రైయ్..రైయ్ మంటూ రేయింబవళ్లు రెచ్చిపోయి పోటీలు పడీ ఇసుక అక్రమ రవాణాకు జోరు పెంచారు. ఆ రవాణాను అరికట్టడం వెనుక అనుమానాలు ఎన్నో తలెత్తుతున్నాయి. పోలీస్ ,రెవిన్యూ శాఖలు ఇసుక తోడేళ్ల పట్ల భరతం పట్టడంలో జంకుతున్నారో... ఎవరికి వారు జారుకుంటున్నారో.. ప్రశ్నార్ధకంగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండలంతో పాటు కొత్తగూడెం మునిసిపాలిటీ పరిధిలోని గాజులరాజం బస్తీ, బుడిదగడ్డ, పాతకొత్తగూడెం, పెనుబల్లి, ఎస్ సిబి నగర్ తదితర ప్రాంతాల్లో ఉన్న వాగుల నుంచి ఇసుకను తోడేస్తున్నారు. ఈ తతంగం అంతా అధికారుల అనుమతితో సక్రమం అయితే రాత్రి వేళల్లో గుట్టు చప్పుడు కాకుండా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ పెద్ద శబ్ధాలతో ట్రాక్టర్లు సందు గొందుల్లో నుంచి తోలడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాత్రి వేళలో ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని మొత్తుకుంటున్నప్పటికీ వారి బాధలు పట్టీపట్టనట్లుగా ఇసుక తోడేళ్లు వ్యవహరిస్తూ పలు శాఖలకు సవాల్ విసురుతున్నాయి. మీరు ఎట్లా పట్టుకుంటారో చూస్తానా అంటూ ఇసుక అక్రమదారులు ఆయా ప్రాంతాలలో కౌన్సిలర్లు , సర్పంచుల అండదండలతో రాజ్యమేలుతున్నారు. ఎన్ని వార్తలు అయినా రాసుకోండి మేము మాత్రం రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రావాణాను ఆపేదే లేదంటూ హెచ్చరికలు సైతం జారీ చేస్తున్నారు. దీనిని బట్టి చూస్తే ఇసుక అక్రమ రవాణా వెనుక బడాబాబుల హస్తం ఉన్నట్లు తెలుస్తుంది.

## త్రాగు నీరు ఇప్పించండి సారు....



**పాల్వంచ (రూరల్), జనవరి 02 (ప్రజా జ్యోతి ):**

పాల్వంచ పట్టణ పరిధిలో ఉన్నా పాండురంగాపురం తండా గ్రామ పంచాయతీ గ్రామస్తులు ,గత రెండు నెలలుగా నీరు లేక ఇబ్బంది పడుతున్నారు, ఇదే విషయమై అధికారులకు ఎంత మొర పెట్టుకున్న ఏ ఒక్కరు సమస్య పరిష్కారం చేయలేదు,దీనితో విసుకు చెందిన ప్రజలు గ్రామ పరిధిలో ఉన్నా బోర్ దగ్గర ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు,అనంతరం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు, ఒకవైపు భగీరథ నీళ్లు గత వారం రోజులు గా రావటం లేదు అనీ, అలాగే పంచాయతీ నీళ్లు రాక రెండు నెలలు కావస్తున్న అధికారులు పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, డ్రైనేజి అస్తవ్యస్తంగా ఉన్నదని, విధి లైట్లు వెలగటం లేదని, అలాగే గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని ఎంపిడివో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వీరబాబు గారికీ వినతి పత్రం ఇవ్వటం జరిగింది, స్పెషల్ ఆఫీసర్,గ్రామ కార్యదర్శి, యంపివో,యంపిడివో లు ఎవ్వరు స్పందించలేదని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో గార్ల శ్రీను,రాము ఇట్టేబోయిన, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రు నాయక్, చల్లా లింగయ్య తదితరులు పాల్గొన్నారు,సమస్య పరిష్కారం చూపకపోతే ఖాళీ బిందెలతో ఆఫీస్ ముందు నిరసన ధర్నా చేస్తామని గ్రామస్తులు పేర్కొన్నారు

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, ప్రజాప్రతినిధులు



**ఇల్లందు, జనవరి 2, ప్రజాజ్యోతి:**

ఎమ్మెల్యే కోరం కనకయ్యకు గురువారం అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు క్యాంపు కార్యాలయంలో కలిసి పూల బొకేలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ సిఈఓ నాగలక్ష్మి, యంపిడిఓ దన్ సింగ్, తహసీల్దార్ కోట రవికుమార్, ఇరిగేషన్ అధికారులు, ఎస్బిఐ ఇల్లందు బ్రాంచ్ మేనేజర్ ప్రధాన్, ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, హరి హర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, పడిదల నవీన్, వరద రాంచందర్, ఉల్లింగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*బూర్గంపహాడ్ జనవరి 2 (ప్రజాజ్యోతి ):*



ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గం పహాడ్ వెల్ఫేర్ సొసైటీ ఏర్పడిన సందర్భంగా తొలిసారి 2025 నూతన సంవత్సర సందర్భంగా 44 మంది సభ్యులతో కూడిన క్యాలెండర్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా క్లబ్ సభ్యులందరూ కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత పూల మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు.కలెక్టర్ క్యాలెండర్ ఆవిష్కరించి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాల సందర్భంగా భద్రాచలంలో గిరిజన సాంప్రదాయాలకు సంబంధించిన హాట్స్ ఏర్పాటు చేయడం శుభదాయకమని చాలా కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం క్లబ్ సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డొంకన చంద్రశేఖర్,ఆకుల రఘు,మచ్చా సురేష్, దామర ఆదినారాయణ, శనగ మల్లేష్, కోలే దామోదర్ రావు,పోతుగంటి రాంప్రసాద్,దాసరి ప్రసన్నకుమార్,సాల్వేరు ప్రభాకర్, ఏడారి రమేష్, చవ్వ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## 9 తేదీన అస్గర్ స్థూప ఆవిష్కరణ సంతాప సభను జయప్రదం చేయండి. న్యూ డెమోక్రసీ.

*గుండాల. ప్రజాజ్యోతి 2.*



ఈనెల 9న అస్గర్ స్థూపావిష్కరణ సంతాప సభను జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ నాయకులు గౌని నాగేశ్వరరావు కోరం సీతారాములు ఆర్ఎం నరేష్ ఒక ప్రకటనలో కోరారు న్యూడెమోక్రసీ మండల కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకున్నట్లు ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ అస్గర్ 1992 నుండి ఆనాటి పార్టీ నాయకులు ముక్తార్ భాష ఆధ్వర్యంలో చేరి అంచలంచలుగా మండల స్థాయి వరకు పనిచేసి అనేక కార్యక్రమాలలో నిలబడి ఉద్యమాలను ముందుండి నడిపించేవాడని ఈ మండలంలో జరిగే గిట్టుబాటు తునికి ఆకు రేట్ల విషయంలో తన పాత్ర ఉందన1మండలంలో జరిగే అనేక ఆందోళన కార్యక్రమాల్లో తన ముందుండేవాడని వారన్నారు అని పేర్కొన్నారు అనేక ఇబ్బందులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ పార్టీ కార్యక్రమాల్లో ముందుండేవాడని వారు అన్నారు ఈయనతో ఈ నెల 9న జరిగే స్థూప ఆవిష్కరణ సంతాప సభను ప్రజలు అధికంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఈసం కృష్ణ యాసారపు వెంకన్న నిమానాల ఉపేందర్ పెండేకట్ల పెంటన్న బానోతు లాలు పాయం ఎల్లన్న వచ్చే ఎర్రయ్య పూణెం నరసయ్య పాల్గొన్నారు

## ఘనంగా ఎంఏ కబీర్ సంస్మరణ సభ....



*దమ్మపేట, జనవరి 2 (ప్రజాజ్యోతి )*

కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దివంగత ఎంఏ కబీర్ 3 వ సంస్మరణ సభ గురువారం మండల కేంద్రంలోని జీడిగింజల గోదాం సెంటర్ లో గల ఆయన అభిమాని ఉలవల రాంబాబు హోటల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి,కొద్దిసేపు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ క్రమంలో జారే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ముందుండి ఎన్నో కష్టాలను ఓర్చి నడిపించారని,పార్టీ అధిష్టాన నిర్ణయాలను శిరశావహించి మండల కాంగ్రెస్ కు ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని జారే కొనియాడారు.నిమ్మవర్గాల అభివృద్ధికి కబీర్ చేసిన కృషి,ఆయన వ్యక్తిత్వం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం ఆయన మిత్రబృందం సభ్యులు మాట్లాడుతూ కబీర్ సేవాగుణాన్ని,ఆయన నిరాడంబర జీవితం పట్ల తమ జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మాజీ జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు ఎండీ వలీపాష,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్నంశెట్టి చిట్టిబాబు, నాయకులు పగడాల రాంబాబు, చిన్నంశెట్టి యుగంధర్,రొయ్యల కుమార్,ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ ఎస్ కే దస్తగీర్,ఫాస్టర్ లు దేవయ్య,ఉలవల రాంబాబు, సోమవరపు శ్రీను,పెరుమాళ్ళ కృష్ణమూర్తి, సోయం రాజు,మిత్ర బృందం సభ్యులు పసుపులేటి వెంకటేశ్వరరావు,అత్యం రామకృష్ణ, ఈశ్వరప్రగడ సుబ్బారావు, బాష తధితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం గోదావరి బ్రిడ్జిపై రక్షణ వలయం ఏర్పాటు చేయాలి

*బూర్గంపహాడ్,జనవరి 02(ప్రజాజ్యోతి ):*



దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాద్రికి నిత్యం వందలాది మంది భక్తులు సీతారాముల దర్శనానికై వస్తూ ఉంటారని శ్రీరాముని దర్శన భాగ్యంలో ప్రధాన ఘట్టం పుణ్య గోదావరి నది ఒక పుణ్యక్షేత్రంగా విరజిల్లుతున్న తరుణంలో నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం–సారపాక అనుసంధానంగా గోదావరి నదిపై ఉన్న బ్రిడ్జి ఆత్మహత్యలకు పాల్పడే వారికి ప్రమాదాలకు నిలయంగా ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు డి పున్నం చంద్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేకమంది ఈ బ్రిడ్జి పైనుంచి గోదావరిలోకి దూకి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని గోదావరి నదిలోకి దూకేందుకు అనుకూలంగా లేకపోతే కొంత వ్యవధి దొరకడంతో ఆత్మహత్యలు పాల్పడేవారు తన నిర్ణయాన్ని మార్చుకుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక్కడ ఆత్మహత్యలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు బ్రిడ్జికి రక్షణ వలయం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు. బ్రిడ్జికి ఇరువైపులా ఐదు అడుగుల ఎత్తులో ఇనుప కంచె ఏర్పాటు చేయాలని, సిసి కెమెరాలు అమర్చి పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేయాలని, పోలీస్ సిబ్బందిని,మహిళా హోంగార్డులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని అలాగే ప్రతిరోజు గోదావరి నది ప్రాంతాల్లో బ్లూ కోట్ సిబ్బందిని పర్యవేక్షించే ఏర్పాటు చేయాలని వారు అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించి స్థానికంగా ఉన్న వివిధ పరిశ్రమల యాజమాన్యాలతో చర్చించి యుద్ధ ప్రాతిపదికపై ఇరువైపులా కంచె ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకొనుటకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## బీసీ ఆశ్రమ పాఠశాల లో వైద్య శిబిరం



*టేకులపల్లి, జనవరి 02,ప్రజాజ్యోతి:*

మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బీసీ ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరమైన పిల్లలకు చికిత్స అందించడం జరుగుతుంది.పిల్లలకు చలికాలంలో వచ్చే వ్యాధులు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం విధానంపై పిల్లలకు అవగాహన కల్పించారు. పిల్లలు హాస్టల్లో ఇచ్చే స్నాక్స్ ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలని బహిరంగ ప్రదేశాల్లో అపరిశుభ్రమైన,వాతావరణంలో తయారుచేసిన ఆహార పదార్థాలు,కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్స్,జంగ్ ఫుడ్ తీసుకోవద్దని పిల్లలకు వారు సూచించారు. అదేవిధంగా పిల్లలు ఆహార వ్యర్థాలను డస్ట్ బిన్ లో మాత్రమే వేయాలని వారు అన్నారు. వంటశాల,భోజన శాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఈగలు పెరుగుదలను అరికట్టవచ్చని వారు అన్నారు. వంటశాల,భోజనశాలను పరిశీలించి వంట వారికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సిబ్బంది రేష్మ, సులోచన ,రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పోదేం వీరయ్య జన్మదినం సందర్భంగా




*పాల్వంచ, జనవరి 02(ప్రజాజ్యోతి ):*

తెలంగాణ ఆటవి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గౌరవనీయులు పోదేం వీరయ్య జన్మదినం సందర్భంగా ఈరోజు ఆయన స్వగృహం నందు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు అంతోటి పాల్ ,లాలు నాయక్,జ్ఞాని, పాల్గొన్నారు

## ఎమ్మెల్యేని కలిసీ శుభాకాంక్షలు తెలిపిన - ఎంపీడీవో



*టేకులపల్లి, జనవరి 02,ప్రజాజ్యోతి:*

మండలంలోని కోయగూడెం ఎమ్మెల్యే స్వగృహం నందు స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యను,ఎంపీడీవో రవీంద్రరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## ఫిబ్రవరి 4న ఖమ్మంలో కళాకారుల ఎంపిక

ప్రముఖ కళాకారుడు తోకల రవి ప్రసాద్



బూర్గంపాడు జనవరి 2 (ప్రజా జ్యోతి):

ప్రముఖ సినీగేయ రచయిత, వాగ్గేయకారుడు ప్రజా కవి వరంగల్ శ్రీనివాస్ రచించిన "నూరేళ్ల నా ఊరు"గేయ కావ్యం 243 చరణాలతో 243 మంది గాయని,గాయ కుల చేత పాడించాలనే సంకల్పం తో కళాకారుల ఎంపిక ఫిబ్రవరి 4వతేదిన, శనివారం ఉదయం 9:00గంటల నుండి ఖమ్మం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని ప్రముఖ కళాకారుడు తోకల రవి ప్రసాద్ తెలిపారు.అనంతరం పెద్ద ఎత్తున ఆవిష్కరణ కార్యక్రమం పాట ప్రదర్శన ఉంటుందని, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అనేక మట్టి గొంతులను వెలికి తీసి ఈ పాటలో భాగస్వామ్యం చేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొ న్నారు.నూరేండ్ల ఊరు ఎట్లుం డెను, ఆనాటి ప్రజల జీవన స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయో,సమాజం ప్రస్తుతం ఎంత మార్పు జరిగిందో, మనుషుల్లో వచ్చినటువంటి మార్పుని మానసిక పరిస్థితులను గురించి విపులంగా విశదీ కరించి కవితాత్మకంగా రాసిన సుదీర్ఘ గేయ కావ్యం పాడడం కోసం కళాకా రులను ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా కళాకారులు భాగస్వామ్యం అవ్వడం అనేది మనకు దక్కిన వరంగా భావిస్తూ మన ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని కళాకారులు ఎవరైనా సరే తమకు నచ్చిన పాటను పాడి వరంగల్ శ్రీనన్నను మెప్పించి ఈ 243 చరణాల పాటలో భాగస్వామ్యం అవ్వడానికి అవకాశం పొందాలని ఆయన పేర్కొన్నారు. పాడే పాటలకు న్యాయ నిర్ణేతగా "నూరేళ్ళ నా ఊరు "గేయకావ్య రచయిత వరంగల్ శ్రీను, ప్రజా గాయకుడు సిద్దెల హుస్సేన్ పాల్గొంటారని ఆయన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన అన్నారు.

## చైనా మాంజా వాడకం వలన పిల్లలకు ప్రమాదకరం

టేకులపల్లి, జనవరి 02,(ప్రజాజ్యోతి):



చైనా మాంజా వాడకం వలన పిల్లలకు ప్రమాదకరమని టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపారు.రానున్న తెలుగు సంక్రాతి పండుగ దృష్ట్యా టేకులపల్లి మండలం లో ఎవరూ కూడా చైనా మాంజా ని వాడడం నిషేధం,ఆ చైనా మాంజా వలన పతంగులు ఎగురవేసే సమయంలో మనిషి యొక్క మెడకు చేతులకు ఇంకా ఎక్కడైనా శరీర భాగాలు తగిలినచో ప్రాణ హాని కలిగే అవకాశం ఉన్నది, కావున మండలంలో పతంగి దుకాణం, షాపులలో గాని ఎక్కడైనా గాని ఈ చైనా మాంజాన్ని అమ్మవద్దని దుకాణదారులను హెచ్చరిం చడం అయినది కొనుగోలు చేయడం గాని అమ్మడం గాని చేయకూడదు అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని ఎస్ఐ పోగుల సురేష్ తెలిపారు.

## పేద కుటుంబం రాంబాబుకుఆర్థికసాయం

సాయం అందించిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్



జూలూరుపాడు, జనవరి 2(ప్రజా జ్యోతి

మండలం పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన బిల్డింగ్ వర్కర్ ఢిల్లీ రాంబా బు బిల్డింగ్ వర్క్ చేస్తుండగా ప్రమాదవశాత్తు చేయి విరగ డంతో, రాంబాబు ఇంటి అవసరాల నిమిత్తం గురువారం బిల్డింగ్ y వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు, గుడిమెట్ల సీతయ్య, ఎస్కె కరీముల్లా, బలుగూరి నరసింహారావు, వేముల నరసింహులు ఢిల్లీ రాంబాబుకు ఆర్థిక సహాయం అందజేశారు.

## మహిళా సమస్యలపై సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పోరాడాలి

ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి యం.జ్యోతి

ఐద్వా ఆధ్వర్యంలో డిబేట్ కాంపిటీషన్




భద్రాచలం టౌన్, జనవరి 2(ప్రజాజ్యోతి )

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహి ళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా ప్రధాన కార్యదర్శి యం.జ్యోతి అన్నారు.సావి త్రిబాయి పూలే 194వ జయంతి సంద ర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పట్టణ కమిటీ ఆధ్వ ర్యంలో క్రాంతి విశ్వవిద్యాలయం నందు మహిళల విద్య-సావిత్రిబాయి పూలే కృషి అంశంపై డిబేట్ కాంపిటీ షన్ నిర్వహించారు. ఈ కాంపిటీషన్లో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐద్వా జిల్లా కార్యదర్శి జ్యోతి, ఐద్వా జిల్లా అధ్యక్షులు డి. సీతాలక్ష్మి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు విద్యా అవ సరం యొక్క ప్రాధాన్యతను గమనిం చిన సావిత్రిబాయి పూలే అనేక అవమా నాలు భరించి మహిళలకు విద్య నేర్పిం చేందుకు కృషి చేసిందని, ఆనాడు ఉన్న మూఢాచారాలకు, బాల్యవివాహాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా ఆమె తన భర్త జ్యోతిబాయ్ పూలేతో కలిసి సంస్కరణ ఉద్యమంలో పాల్గొన్నదని అన్నారు. ఆమె కుల వ్యవస్థతకు వ్యతిరే కంగా, మహిళ హక్కుల కోసం తన తుది శ్వాస వరకు పోరాడిందని అన్నారు. ఆమె ఇచ్చిన స్ఫూర్తితో మహిళా సమస్యలపై పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు.

### అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి

మహిళలు అన్ని రంగాల్లో రాణించా లని పిలుపునిచ్చారు. నేడు విద్య అనేక కొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో మహిళలు విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని అన్నారు.. సమాజాభివృద్ధిలో మహిళల విద్య కీలకమైనదని ఆమె అన్నారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం చేస్తున్న కృషికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఐద్వా జిల్లా ఆఫీస్ బేరర్ నాదెళ్ల లీలావతి, జిల్లా కమిటీ సభ్యులు జీవన జ్యోతి, ఏ. జె. గౌతమి, ఎర్రం శెట్టి పూర్ణిమ దేవి గడ్డం నాగలక్ష్మి,డి.అశ్విత తదితరులు పాల్గొన్నారు. డిబేట్ కాంపి టీషన్ కు న్యాయ నిర్ణీతలుగా పూర్ణిమ, గౌతమీలు వ్యవహరించారు. కాంపిటే షన్లో విజేతలుగా నిలిచిన వారికి ఐద్వా పట్టణ కమిటీ తరఫున షీల్డ్ లు బహుక రించడం జరిగింది.

## నెహ్రూ కప్ లో భద్రాద్రి స్పోర్ట్స్, డార్క్ లెవెన్ జట్ల విజయం



భద్రాచలం టౌన్, జనవరి 2(ప్రజాజ్యోతి )

భద్రాచలం పట్టణం లోని జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో తాళ్లూరి భారతి దేవి స్మారక ప్రైజ్ మనీ నెహ్రూ కప్ టోర్నమెంట్ లో భాగంగా గురువారం జరిగిన పోటీలలో భద్రాద్రి స్పోర్ట్స్. భద్రాచలం. డార్క్ లేవన్ కొత్తగూడెం జట్లు విజయం సాధించాయి. ఉదయం జరిగిన మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన గని లెవెన్ జట్టు నిర్ణీత 18 ఓవర్లలో 93 పరుగులు చేసి అంతా అవుట్ అయ్యారు. 94 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన భద్రాద్రి స్పోర్ట్స్ జట్టు 13 ఓవర్లలో 95 పరుగులు చేసి విజయం సాధించారు. ఈ జట్టులోని రాకేష్ 33 పరుగులు, సురేష్ 14 పరుగులు సాధించారు. భద్రాద్రి స్పోర్ట్స్ జట్టులోని సాయి వరుణ్ మూడు ఓవ ర్లలో 14 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీయడంతో అతనిని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపిక చేశారు. ఈ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ని ప్రముఖ వ్యాపారవేత్త కే ఎన్ ఆర్ మార్ట్ అధినేత నాగరాజు అందించారు. మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్లో కొత్తపేట జట్టు పైడార్క్ లెవెన్ కొత్తగూడెం జట్టు విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన డార్క్ లెవెన్ జట్టు 19 ఓవర్లలో 132 పరుగులు చేశారు. ఈ జట్టులోని గోపి 33 బంతుల్లో 48 పరుగులు, పవన్ 29 పరుగులు సాధించారు. 133 పరుగుల విజయ లక్ష్యం తో బ్యాటింగ్ ప్రారంభించిన కొత్తపేట జట్టు ఇప్పు డంటే కుదరలేదు 16 ఓవర్లలో 95 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యారు. ఈ మ్యాచ్లో మూడు వికెట్లు తీసిన శ్రీనివాస్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును తెలుగు దేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.కె అజీమ్ అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ ఫౌండర్ తోటమల్ల వెంకట బాలయోగి, అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్.కె సలీం, కోశాధికారి కుంచాల సదానందం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, ఉదయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్టీ ఉపాధ్యాయుల సమ్మెకు పీజీ హెచ్ఎంటీడబ్ల్యు అసోసియేషన్ మద్దతు

-14వ రోజుకు చేరిన సీఆర్టీల సమ్మె



భద్రాచలం, జనవరి 2 (ప్రజాజ్యోతి ):

భద్రాచలం ఐటీడీఏ ఎదురుగా గత 14 రోజులుగా గిరిజన ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉపాధ్యాయులు నిరసన దీక్ష చేపడుతున్నారు. 14వ రోజు గురువారం ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉపాధ్యాయులు తమ సమస్యలు పరిష్కరించాలని శిబిరం వద్ద సమ్మె చేపట్టగా వారికి పీజీహెచ్ఎంటీడబ్ల్యు అసోసియేషన్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరినీ రెగ్యులర్ చేయా లని, హైకోర్టు ఇచ్చిన మినిమం టైమ్స్ అమలు పర్చాలని, 61 ఏళ్ల ఉద్యోగ భద్రత కల్పించాలని, మహిళలకు ప్రసూతి సెలవులు 180 రోజులు కల్పించాలని, ఉద్యోగి మరణించిన లేదా పదవీ విరమణ పొందిన వారికి రూ. 30 లక్షలు ఎక్స్‌గ్రేషియో ప్రక టించాలని డిమాండ్ చేశారు. సమ్మెకు పీజీహెచ్ఎంటీడబ్ల్యు అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జి.భద్రు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, మహిళా అధ్యక్షురాలు డి.నాగ మణి, చందు, మోతీరా, కేవీ వెంకటరమణ, బుచ్చిరాములు, బావసింగ్, మహాలక్ష్మి, వీరభద్రమ్మ, సరస్వతి, చంద్రకళ, నాగరాజు, పద్మలు మద్దతు పలకగా ఈ కార్యక్ర మంలో గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్య క్షుడు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవికుమార్, జిల్లా నాయకులు రాజేష్, భాస్కర్, భూక్యా కోటయ్య, సురేష్, సక్కు, మహిళా అధ్యక్షులు సరస్వతి, రూప, నిర్మల, కమలజ్యోతి, వెంకట్, పాంచాలి, రాష్ట్ర, జిల్లా మహిళా నాయకులు నిర్మల, సునీత, వెంకటరమణ, బుచ్చయ్య, నర్సింహారావు, నాగేశ్వరరావు, రమేష్, జోహార్, బాబుసింగ్, నరేష్, జ్యోతి, సుజాత, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ను కలిసిన-కొత్వాల

పాల్వంచ, జనవరి 02(ప్రజాజ్యోతి):



నూతన సంవత్సరం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ను రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, గురువారం రాత్రి కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను కొత్వాల తోపాటు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటే శ్వర్లు, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, జిల్లా షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ సావిత్రి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు వాసు, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ మ్యూజియం పనులు వెంటనే పూర్తిచేయాలి.

–భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్



*భద్రాచలం, జనవరి 2(ప్రజాజ్యోతి):*

ట్రైబల్ మ్యూజియం పనులను వెంటనే పూర్తిచేయాలని ఐటీడీఏ పీవో రాహుల్ అధికారులకు సూచించారు. గురువారం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను మ్యూజియం అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి దగ్గర పడుతుండటంతో మ్యూజియం అభివృద్ధి కోసం జరుగుతున్న పనులు 5వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు. మ్యూజియం చుట్టూ పెన్సింగ్ మట్టిక లర్ లో ఉండాలని, సెల్ఫీ పాయింట్ పర్యాటకులకు ఆకర్షణగా ఉండేలా డిజైనింగ్ చేయాలని, పిల్లలు ఆటవిడుపుగా నిర్మాణం చేపడుతున్న క్రీడాస్థలం క్రీడా పరికరాలు వస్తున్నందున వెంటనే పూర్తయ్యేలా చూడాలన్నారు. పర్యాటకులు కూర్చునేలా వెదురుతో తయారు చేసిన కుర్చీలు సోఫాలు అమర్చాలని సెల్ఫీ పాయింట్ మాత్రం మంచి డిజైనింగ్ చేసి ఉండాలని, మ్యూజియం దగ్గర నుంచి పర్యాటకులు ప్రవేశించే స్వాగత ద్వారం వరకు విద్యుత్ దీపాల కాంతులతో చూపరులకు కనువిందు చేసేలా ఉండాలన్నారు. కళాఖండాలు వరుసక్రమంలో అమర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ , డీడీ మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, ఎఫ్ఏసీ ఉదయ్ కుమార్, జేడీఎం హరికృష్ణ, ఏపీవో పవర్ ఏఈ మునీర్పాషా, డీఈ హరీష్, మ్యూజియం ఇన్చార్జ్ వీరాస్వామి లు పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే కఠినచర్యలు

–భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్



*భద్రాచలం, జనవరి 2 (ప్రజాజ్యోతి):*

భద్రాచలం డివిజన్ పరిధిలో నిషేధిత చైనా మాంజా విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ హెచ్చరించారు .గురువారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ డివిజన్ పరిధి లోని గ్రామాల్లో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, ఎప్పటికప్పుడు నిఘా పెడుతున్నామన్నారు. చైనా మాంజా వల్ల మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. చైనా మాంజా అమ్మిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఒప్పందం ప్రకారం పెరిగిన రేట్లు అమలుచేయాలి.

–మెరుపు సమ్మెకు దిగిన హమాలీ కార్మికులు



*భద్రాచలం టౌన్, జనవరి 2 (ప్రజాజ్యోతి )*

2024 అక్టోబర్లో జరిగిన జీసీసీ సివిల్ సప్లై రేట్ల ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హమాలీ కార్మికులు శుక్రవారం మెరుపు సమ్మెకు దిగారు. సీఐటీయూ పట్టణ ఇన్చార్జ్ గడ్డం స్వామి సమ్మెను ప్రారంభించి హమాలీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీశారు. సీఐటీయూ నాయకులు నకిరికంటి నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గడ్డం స్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై, జీసీసీ హమాలీ కార్మికుల ఎగుమతి, దిగుమతి రేట్ల విషయమై గత మూడు నెలల క్రితం అన్ని కార్మిక సంఘాల సమక్షంలో సివిల్ సప్లై కమీషనర్, అధికారులు చర్చలు జరిపి పాత రేట్ల కంటే అదనంగా మూడు రూపాయల దిగుమతి, ఎగుమతి రేట్లు పెంచడం జరిగిందని, పెంచిన రేట్లను జనవరి నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఒప్పందం జరిగిన వెంటనే జీవో జారీచేసేవారని, మూడు నెలలు గడుస్తున్నా దీనిపై జీవో విడుదల చేయకపోవడం సరైందికాదన్నారు. తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం హమాలీ రేట్ల పెంపు జీవోను విడుదల చేసి జనవరి నుంచి ఏరియర్స్ బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై స్పందించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అజయ్ కుమార్, రాములు, జీసీసీ హమాలీలు సుబ్రమణ్యం, ప్రసాద్, శేషు, లోకేష్, రామారావు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## చైనా మంజాలు విక్రయాలు కలిపితే కఠిన చర్యలు



*ఇల్లందు, జనవరి 2, ప్రజాజ్యోతి:*

సంక్రాంతి పండుగ నేపథ్యంలో గాలిపటాలను ఎగురవేసేందుకు చైనా మంజాలు విక్రయాలు కలిపితే కఠిన చర్యలు తప్పవని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను హెచ్చరించారు. గురువారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లందులో పతంగి షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ చైనా మంజాతో పాతంగులు ఎగురవేయడం వల్ల ప్రాణహాని ఉందని తెలిపారు. చైనా మాంజా పతంగులు ఎగురవేసే సమయంలో మనిషి మెడ, చేతులు, మిగిత శరీర భాగాలకు తగిలినచో ప్రాణ హాని కలిగే అవకాశం ఉందన్నారు. ఇల్లందు పట్టణంలో పతంగి దుకాణం, షాపులలో ఎక్కడైనా చైనా మాంజా విక్రయాలు జరపవద్దని సూచించారు. అదేవిధంగా వినియోగదారులు చైనా మంజాలను కొనుగోలు చేయవద్దని కోరారు.

## విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకునేలా కృషిచేయాలి

–ఐటీడీఏ పీవో రాహుల్



*భద్రాచలం, జనవరి 2(ప్రజాజ్యోతి*

గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు బోధిస్తున్న పాఠాలతో పాటు కంప్యూటర్ లో పరిజ్ఞానం పెంపొందించుకునేలా హెచ్ఎంలు కృషిచేయాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. గురువారం ఐటీడీఏ పీఎంఆర్సీ భవనంలోని సమావేశ మందిరంలో ఏటీడీవోలు, పీజీహెచ్ఎంలు, కంప్యూటర్ శిక్షకులు ఒకరోజు శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భవిష్యత్ లో ప్రతి పాఠశాలల్లో ఆన్లైన్ చదువులు ఇంటర్నెట్ ద్వారా బోధన జరిగే అవకాశం ఉన్నందున ప్రైమరీ స్కూల్ పిల్లల నుంచి మూడో తరగి నుంచి తప్పనిసరిగా పూర్తిస్థాయిలో కంప్యూటర్ నాలెడ్జ్ సబ్జెక్టులకు సంబంధించి ప్రతి అంశం తెలిసేలా నేర్పించాలని, ప్రతిరోజూ చదువుతో పాటు కంప్యూటర్ శిక్షణ పిల్లలకు తెలియచేయాలని సూచించారు. ఈ విషయంలో హెచ్ఎంలు సబ్జెక్టు టీచర్లు తప్పనిసరిగా బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలకు 15 కంప్యూటర్లు సరఫరా చేస్తామన్నారు. పాఠశాలల పర్యవేక్షణకు వచ్చినప్పుడు తప్పనిసరిగా పిల్లలు కంప్యూటర్ గురించి అడిగితే ప్రతి అంశం చెప్పేలా నిష్ణాతులను చేయాలన్నారు. ఈ సమావేశంలో డీడీ మణెమ్మ, ఖమ్మం డీడీ విజయలక్ష్మి, ఏసీఎంవో రమణయ్య, రాములు, ఏటీడీవోలు అశోక్ కుమార్, చంద్రమోహన్, రాధమ్మ, జహీరుద్దీన్, సత్యవతి, ఏవో నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన జియం



*ఇల్లందు, జనవరి 2, ప్రజాజ్యోతి:*

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను గురువారం సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం వీసం కృష్ణయ్య ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన జెకె ఓసి ప్రాజెక్టు గురించి ఎమ్మెల్యేకు తెలియజేసి తగు సహకారాన్ని అందించాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కావలసిన సహకారాన్ని అందజేస్తామని తెలిపినట్లు జియం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షులు జె. వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం కప్ -2024 రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు

– అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

*కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 02 (ప్రజా ప్రతిభ)*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ 2024 క్రీడా పోటీలలో భాగంగా రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులు సత్తా చాటారు. సీఎం కప్ 2024లో భాగంగా జవహర్లాల్ నెహ్రూ క్రీడా ప్రాంగణం హన్మకొండలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులు 86 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. మొత్తం అథ్లెటిక్ విభాగంలో స్వర్ణ పథకాలు 12, వెండి పథకాలు 05 మరియు కాంస్య పథకాలు 11 సాధించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించి, రాష్ట్రస్థాయిలో జిల్లాకు పేరు తెచ్చిన అథ్లెటిక్ క్రీడాకారులను, క్రీడా శాఖ అధికారి పరంధామరెడ్డిని, అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ మహిధర్ మరియు మహిళలలో ఆర్చరీ విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను అభినందించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అభినందించారు.



# రైతులకు నీరందించమే లక్ష్యం

**ఇల్లందు, జనవరి 2, ప్రజాజ్యోతి:** నియోజకవర్గంలోని రైతులకు పంటలకు నీరందించమే తన లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రౌండ్ వాటర్ పెంచేందుకు తీసుకోవాల్సిన వాటి గురించి ఇరిగేషన్ అధికారులతో చర్చించినట్లు తెలిపారు. అదేవిదంగా ఏటిసి భవనం కోసం 30 ఎకరాలు, ప్రభుత్వం వైద్యశాల, ఇంటిగ్రెట్ మార్కెట్ భవనాలతో పాటు సుమారుగా 70 నుంచి 80 ఎకరాల భూమి అవసరం ఉందని తెలిపారు. కోల్డ్ స్టోరేజ్ ను వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇల్లందు పట్టణ ప్రజలకు మంచి నీరు అందించే ఇల్లందులపాడు చెరువు పూడిక తీయించడం జరుగుతుందన్నారు. భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వ భూమి లేనందున సింగరేణి భూమి ఇచ్చేందుకు అధికారులు సుముఖంగా లేరని, సింగరేణి సి అండ్ యండితో మాట్లాడుతానని తెలిపారు. ఇల్లందు నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.



## సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పాత నిర్మాణం కొనసాగించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్



**జూలూరుపాడు, జనవరి 2 ప్రజా జ్యోతి.**

గోదావరి జలాలు జిల్లాలో సాగు భూములకు అందేవరకు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు, గురువారం నాడు సిపిఎం కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశం జరుగుతుంది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చడం వల్ల జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు, పాత డిజైన్ ప్రకారం ఇల్లందు, కొత్తగూడెం, పినపాక మండలాలకు సాగునీరు వచ్చే అవకాశం ఉంది, కానీ డిజైన్ మార్చి గోదావరి నీళ్ళు జిల్లా రైతాంగానికి అందకుండా మోసం చేసిన మంత్రులు జిల్లా ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు, ఇప్పటికైనా పాత డిజైన్ ప్రకారం సీతారామ ప్రాజెక్టు నిర్మించి గోదావరి నీటితో జూలూరుపాడు మండలాన్ని సస్యశ్యామలం చేయాలని కోరారు, అదేవిధంగా పోడు భూములకు త్రీ ఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని, గిరిజనేతరుల సాగులో ఉన్న పోడుభూములకు అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసి మండల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు, సాగు భూములు సర్వే చేసి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, 6 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను ఒకేసారి ప్రకటించాలని డిమాండ్ చేశారు, నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు మంజూరు చేస్తే ఎలా అని ప్రశ్నించారు, భూమి లేని వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు ఇవ్వాలని, ఉపాధి పనికి లింకు పెట్టవద్దని అన్నారు, ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, యాసా నరేష్, మండల కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటి, పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు, ఈశ్వర్, చందర్

## ఎంపీడీవో విజయభాస్కర రెడ్డికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు



**పాల్వంచ, జనవరి 02 (ప్రజా జ్యోతి ):**

నూతన సంవత్సరం సందర్భంగా, విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి కార్యాలయం సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏపీఓ పోరండ్ల రంగా, కార్యాలయ సిబ్బంది వీర బాబు, శారద, రోహిణి గ్రామపంచాయతీ కార్యదర్శులు రవి, శ్రీనివాస్, బాబు రావు తదితరులు పాల్గొన్నారు. రావు, పద్మ, రాధాకృష్ణ, మాలోత్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో అన్నదాన కార్యక్రమం



**భద్రాచలం టౌన్, జనవరి 2 (ప్రజాజ్యోతి )**

భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా మందిరంలో నూతన సంవత్సరం తొలి గురువారాన్ని పురస్కరించుకొని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల అధినేత భద్రాచలం షిర్డీ సాయి బాబా సేవ సమితి ఆలయ మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు మాగంటి సూర్యం పేరున వారి కుమారులు మాగంటి ప్రసాద్, మాగంటి రమేష్ బాబు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం బాబా వారికి అభిషేకం అర్చన జరిపి స్వర్ణ ఆభరణాలు ధరింపజేసి హారతి, అష్టోత్తర నామార్చనలు పూజ కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వెయ్యిమంది సుమారు భక్తులు స్వాములు పాల్గొన్నారని అనంతరం సరోజినీ వృద్ధ ఆశ్రమంలోని 120 మంది వృద్ధులకు భోజనాన్ని మాగంటి సూర్యం పేరున అందజేయడం జరిగింది అని అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన జిల్లా టిజిటిప టిజిఆర్ఎస్ఏ కమిటీలు



**కొత్తగూడెం కలెక్టరేట్ జనవరి 2 ప్రజాజ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ అసోసియేషన్, తెలంగాణ రెవిన్యూ తహశీదార్ల సంఘం నాయకులు పలువురు గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతీష్ వి పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోట రవికుమార్, వివిధ మండలాల నుండి వచ్చిన తాసిల్దారులు భూక్య గన్యా, తూమాటి శ్రీనివాస రావు, అశోక్ కుమార్ తదితరులు ఉండగా, అదే విధంగా టిజిఆర్ఎస్ఏ అధ్యక్షులు బాదావత్ భద్రు, జనరల్ సెక్రెటరీ గుండి రాజులు, అసోసియేట్ ప్రెసిడెంట్స్ బానోత్ లక్ష్మణ్ నాయక్, మైపతి రాజేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్స్ కల్లూరి వెంకటేశ్వరరావు, బర్ల నాగేశ్వరరావు, కోట నరేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో కేక్ కట్ చేయించి, పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్, ఏవో మేడం కు కూడా కలిసి పుష్ప గుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నాటు సారా అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

### సారా బెల్లం గుట్కాలు అమ్మితే చర్యలు తప్పు పోలీసులు.

**జూలూరుపాడు, జనవరి 2 ప్రజా జ్యోతి.**

జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ రవి గురువారం, తన సిబ్బందితో కలిసి సాయిరాం తండా గ్రామంలో అక్రమంగా నిషేధిత నాటు సారా తయారుచేసి అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారంపై మెరుపు దాడి చేసి తేజావత్ కిషన్ తండ్రి పేరు లింగయ్య 42 సంవత్సరములు అనే అతని వద్దనుండి సుమారు నాలుగు లీటర్ల నాటు సారాను స్వాధీన పరుచుకుని సదరు తేజావత్ కిషన్ పై ఎస్సై రవి కేసు నమోదు చేయనైనది. నిషేధిత గుట్కా, నాటు సారా, నల్ల బెల్లం కలిగి ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మండల ప్రజలకు తెలియజేసినారు.

## కోరం సురేందర్ కు శుభాకాంక్షలు తెలిపిన బొడ్రాయి సెంటర్ ప్రజలు



**టేకులపల్లి, జనవరి 02, ప్రజాజ్యోతి:**

మండలంలోని బొడ్రాయి సెంటర్ గ్రామస్థులు, యూత్ కాంగ్రెస్ నాయకులు భద్రాది కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడ్ పవన్ చౌహన్, నాయకులు భూక్యా చందర్ సింగ్, సర్దార్ నాయక్, భూక్య ఈశ్వర్, మూడ్ గణేష్ చౌహన్ , జూగంటి సందీప్, సుగ్గాల గోపి, మురళి, తాటి క్రాంతి, వెంకన్న, కంగాల సుమన్, మూడ్ రవీందర్ గ్రామ పెద్దలు ఊకె సారయ్య, ఎల్లిబోయిన రమేష్, శెట్టిపల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ను కలిసిన-కొత్వాల

**పాల్వంచ, జనవరి 02(ప్రజా జ్యోతి ):**


నూతన సంవత్సరం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ను రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, గురువారం రాత్రి కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను కొత్వాల తోపాటు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, జిల్లా షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ సావిత్రి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు వాసు, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# అవినీతిమయంగా మారిన ఆర్టీవో కార్యాలయం

### పైసలిస్తే చాలు పెనిమిటినే మార్చేస్తారు
### ఫేక్ డాక్యుమెంట్స్ తో లారీ ఓనర్ షిప్ మార్చిన ఘనులు

**కొత్తగూడెం / లక్ష్మీదేవి పల్లి / జనవరి 2, (ప్రజా జ్యోతి):** కొత్తగూడెం రవాణా శాఖ కార్యాలయం అవినీతిమయంగా మారింది. రెవెన్యూ అధికారుల పేరిట తమ కార్యాలయానికి వచ్చిన పత్రాలు ఒరిజినలా, దొంగవా అన్నది కూడ తెలుసుకోకుండా నకిలీ ఫ్యామిలీ సర్టిఫికెట్ ను ప్రామాణికంగా చేసుకుని లారీ ఓనర్ షిప్ మార్చిన ఘటనతో కొత్తగూడెం రవాణా శాఖ కార్యాలయం మరోసారి వార్తల్లోకి ఎక్కింది... పై అధికారులకు లంచాలను అందించేందుకు ఆర్.టీ.ఏ ఎజెంట్స్ ద్వారా దళారీ వ్యవస్థ నిర్వహిస్తున్న సిబ్బంది ఇల్లందుకు చెందిన మారగాని సంధ్య తనకు జరిగిన అన్యాయం గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది. తన భర్త మృతి చెందిన తర్వాత


GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT
Application No

జేకే కాలనీకు చెందిన మౌనిక అనే మహిళా తప్పుడు ఫ్యామిలీ సర్టిఫికెట్ పెట్టి ఆయన పేరు మీద ఉన్న లారీ ను ట్రాన్స్‌ఫర్ చేయించుకుందంటూ మారగాని ఉపేందర్ రావు భార్య మారగాని సంధ్య ఆవేదన వ్యక్తం చేసింది. పేక్ సర్టిఫికెట్ తో లారీ ఓనర్ ట్రాన్స్‌ఫర్ చేసిన ఘటన చూస్తుంటే కొత్తగూడెం రవాణా శాఖ కార్యాలయంలో డబ్బులు పడేస్తే చాలు ఎలాంటి పనులు అయినా చిటికెలో జరిగిపోతాయని చెప్పడానికి ఇదో ఉదాహరణ మాత్రమే కాక, క్రింది స్థాయి సిబ్బంది, ఏజెంట్ ల మాటలు నమ్మి అధికారులు ఎంత గుడ్డిగా వ్యవహరిస్తున్నారో స్పష్టంగా కనపడుతుంది. కుటుంబ పెద్ద మరణిస్తే కుటుంబ సభ్యులు షాక్ నుంచి కోలుకోవడానికి కొంత సమయం పడుతుంది. కానీ ఇలాంటి పరిస్థితి ఎదురైనప్పుడు కుటుంబ పెద్దకు సంబంధించిన కొన్ని కార్యకలాపాలు కొనసాగించేందుకు, ప్రభుత్వ సాయం పొందేందుకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ను రెవిన్యూ శాఖ ద్వారా తీసుకోవాలి. కానీ సదరు మారగాని ఉపేందర్ గౌడ్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ను ఏకంగా ఆర్.టీ.ఏ ఎజెంట్స్ సహాయంతో సిబ్బందే తయారు చేశారు. కాబట్టే రవాణా శాఖ అధికారులు సరైన విచారణ చేయకుండా లారీ ట్రాన్స్‌ఫర్ చేసినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.

## అథ్లెటిక్స్ క్రీడాకారునికి ఆర్థిక సహాయం అందజేత

### మండల సీఐ అశోక్ రెడ్డి మరియు పోలీస్ సమూహం

**అశ్వాపురం, జనవరి 2, ప్రజా జ్యోతి దినపత్రిక** మండల పరిధిలోని కట్టం వారి గూడెం గ్రామానికి చెందిన తాటి మనోజ్ జాతీయ క్రీడలకు ఎంపికయ్యాడు. నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని మండల సిఐ అశోక్ రెడ్డికి తెలియడంతో సిఐ అశోక్ రెడ్డి వారి పోలీసు బృందం కలిసి తాటి మనోజ్ కి ఆర్థిక సాయం అందజేశారు. మండలంలో నిరుపేద కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యను కొనసాగిస్తున్నారు. నవంబర్ 5 వ తారీఖున ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడ పోటీలలో ట్రిపుల్ లాంగ్ జంప్ లో ద్వితీయ స్థానం రాష్ట్రస్థాయి క్రీడ పోటిలకు ఎంపిక అయ్యాడు అనంతరం డిసెంబర్ 30న సికింద్రాబాద్, జింఖానా స్టేడియంలో నిర్వహించిన అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి క్రీడ పోటిలలో మన తెలంగాణ రాష్ట్రం నుండి ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక అయ్యాడు. ఈ నెల 5 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు జార్ఖండ్ రాష్ట్రం, రాంచీ స్టేడియంలో అథ్లెటిక్స్ క్రీడ పోటీలు నిర్వహించనున్నారు.



అక్కడికి వెళ్లే పరిస్థితి లేక పేదరికం అవ్వడం వల్ల ఆర్థిక స్తోమత లేక ఎవరైనా సాయం చేస్తే జాతీయస్థాయిలో ఆడి గెలుపొంది రాష్ట్రానికి జిల్లాకి మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తానని ఆ క్రీడాకారుడు వేడుకొనగా మీడియా ముఖంగా తెలియజేసిన విషయాన్ని తెలుసుకున్న అశ్వాపురం మండల సిఐ అశోక్ రెడ్డి మరియు వారి పోలీస్ సమూహం ఆ క్రీడాకారుడికి వారి మండల పోలీస్ శాఖ తరపున 6000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారుడు తాటి మనోజ్ సీఐ మరియు పోలీస్ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## చీకటి కార్తీక్ ను ఘనంగా సన్మానించిన ఐఎన్టియుసి నాయకులు



**కొత్తగూడెం / జనవరి 2, (ప్రజాజ్యోతి):** కొత్తగూడెం లోని పొంగులేటి శీనన్న క్యాంప్ కార్యాలయంలో ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ లీడర్ గా ఎన్నికైన చీకటి కార్తీక్ ను ఐఎన్టియుసి నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రజాక్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో వారి అడుగుజాడల్లో, వారు చేపట్టిన ప్రతి కార్యక్రమాలలో వారి వెన్నంటూ ఉండి తన వంతు సహకారం అందించడం జరిగిందని తెలిపారు. కార్తీక్ కు దక్కిన ప్రతిఫలమని, అదేవిధంగా గతంలో జరిగిన అన్ని ఎలక్షన్లల లో పొంగులేటి శీనన్న ఆదేశానుసారం గెలుపునకు తన వంతుగా కృషి చేయడం జరిగింది, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల మండల చైర్మన్ జనక్ ప్రసాద్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ ఎస్కే.గౌస్, ట్రెజరర్ భీముడు, సెంట్రల్ నాయకులు సైమన్, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, గోపు కుమార్ స్వామి, ఎం.డి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి, కె.నటరాజ్, డి శంకర్ బాబు, ఐఎన్టీయూసీ నాయకులు ఎం కొమురయ్య, సీతారామరాజు, సామల సందీప్, కాగితం కృష్ణ, హనుమంతు, సాంబశివరావు, ఉమేష్, కే. నాగేశ్వరరావు, భరత్, వసంత్ కుమార్, గౌస్, క్రాంతి, శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్, కిరణ్, డి. శ్రీనివాస్, శేఖర్, భాస్కర్, లెనిన్ బాబు, అంతడుపుల శివ, కొలుగూరు శ్రీనివాస్, రవీందర్, సంపత్, రామ్, ప్రసాద్, రెహమాన్, మిత్రులు, శ్రేయోభిలాషులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కొత్తగూడెం ఏరియాలోని ఫారెస్ట్ డివిజనల్ ఆఫీస్ లో ఉచిత వైద్య శిబిరము



**కొత్తగూడెం సింగరేణి / జనవరి 2, (ప్రజాజ్యోతి):** కొత్తగూడెం ఏరియా డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ కృష్ణ గౌడ్ అభ్యర్థన మేరకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న సిబ్బందికి సింగరేణి మెడికల్ & హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి .ఎం. ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. సుజాత సమక్షంలో కొత్తగూడెం ఏరియాలోని ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయంలో గురువారం ప్రత్యేక వైద్య సభ్యుల బృందంతో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 165 ఫారెస్ట్ సిబ్బందికి ఉచిత వైద్యాన్ని అందించారు. అదేవిధంగా వారికి తగు ఆరోగ్య సూచనలను, సలహాలను సంబంధిత స్పెషలిస్ట్ డాక్టర్లతో తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా ఫారెస్ట్ సిబ్బందికి తగిన మందులను ఇవ్వడం జరిగిందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ తెలిపారు. ఈ సందర్భంగా సిఎఫ్ఓ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు అన్ని విషయాలలో అన్నివేళలా సానుకూలంగా స్పందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రత్యేక ఉచిత మెడికల్ శిబిరములో చీఫ్ కన్జర్వేటివ్ ఆఫీసర్ భీమా నాయక్, డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ కృష్ణ గౌడ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీమతి డాక్టర్ పి. సుజాత, ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి అడిషనల్ సీఎంఓ డాక్టర్ ఉష, వారి డాక్టర్స్ బృందం, జికేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. రమేష్ డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌర్య, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బంది, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.

## పోదెంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఖాజా గౌస్

**ఇల్లందు, జనవరి 2, ప్రజాజ్యోతి:**




రాష్ట్ర అడవి శాఖ కార్పొరేషన్ చైర్మన్, డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్యను గురువారం ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ భద్రాచలంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన, పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో పోదెం వీరయ్య కీలకపాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

## నలుగురు పందెంరాయుళ్లపై కేసు నమోదు

**ములకలపల్లి, జనవరి 02, ప్రజాజ్యోతి:** కోడిపందాలు ఆడుతున్న నలుగురు వ్యక్తులపై ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో గురువారం కేసు నమోదు అయ్యింది. స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నల్లముడి గ్రామ శివారులో కోడిపందాలు అడుతున్నారనే సమాచారం మేరకు దాడి చేసి కోడిపందాలు ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ 3070/– ల నగదు, 3 సెల్ ఫోన్ లు, 2 కోడిపుంజులు, మూడు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. కోడి పందాలు ఆడుతున్న సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాత పద్ధతిలో లేబర్ కార్డు లు ఇవ్వాలి

## బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేల్పుల మల్లికార్జున్



**ములకలపల్లి, జనవరి 02, ప్రజాజ్యోతి:** ఫింగర్ ప్రింట్ ఇంప్లేషన్ తొలగించి, పాత పద్ధతిలో నిర్మాణ కార్మికులకు కార్డులు ఇవ్వాలని, తెలంగాణ స్టేట్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షుడు వేల్పుల మల్లికార్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో బొజ్జా వెంకటరెడ్డి మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాల కు ప్రాతినిధ్యం కల్పించి, ఒక శాతం ఉన్న సెస్ ను 2 శాతానికి పెంచాలన్నారు. 2019 వరకు ఆఫ్ లైన్ లో ఉండటంవల్ల చాలా కేసులు పెండింగులో ఉన్నాయని అన్నారు. కార్మికులు సహాయం కోసం పెట్టుకున్న క్లెమ్ లు నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయని, వీటన్నిటిని తరతగతిని పరిష్కరించి సహాయం అందించాలని అన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబానికి 10 లక్షలు ఎస్గ్రేషియా ప్రకటించి, 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు వృద్ధాప్యం పెన్షన్ 3000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా నాయకులు ఎం డి యూసఫ్, భద్రం, రవి, సుబ్బారెడ్డి, చంటి, వెంకట్ రెడ్డి, మోట రవి, తదితరులు పాల్గొన్నారు.

